**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.26-09-2017.**

# హత్యా యత్నం కేసులో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016వ సంవత్సరంలో **క్రైం.నెం.150/2016 సెక్షన్ 307, 435 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన 1) మాదు రామకృష్ణ (32 సంగి) 2) వీరంకి కిషోర్ (28 సంగిలు), 3) మాదు రామకోటేశ్వర రావు (33 సంగి)లకు ఈ రోజు అనగా ది.26.09.2017న 13వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితులకు 5సంగి జైలు శిక్ష మరియు 20 వేలు జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. ది.06.03.2017వ తేది పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కానూరుకు చెందిన కాట్రగడ్డ లీలా ప్రసాద్ (35 సంగి)ను అటకాయించి కొట్టి అతని బైకును లాక్కుని వెళ్ళి నట్లు, అనంతరం పిర్యాది మోటారు సైకిల్‌ను తగులపెట్టినట్లు ఇచ్చిన పిర్యాధు మేరకు పెనమలూరు పోలీస్‌వారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) మాదు రామకృష్ణ (32 సంగి) 2) వీరంకి కిషోర్ (28 సంగిలు), 3) మాదు రామకోటేశ్వర రావు (33 సంగి)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ దోనేపూడి సాంబశివ రావు గారు, సి.యమ్.ఎస్ పోలీసువారి సహకారంతో, 9 మంది సాక్షులను విచారించి ముద్దాయిలపై నేరం ఋజువైనందున, 13వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టువారు, జడ్జి శ్రీమతి ఎస్.శారధాదేవి గారు ఈ రోజు అనగా ది.26.09.2017న నిందితులకు 5సంగి జైలు శిక్ష మరియు 20 వేలు జరిమానా విధించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితునకు నష్టపరిహారంగా రూ.51 వేలు జరిమానానుండి ఇవ్వవలసినదిగా ఆదేశించడమేనది.

---xx---